News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :282 | ఖమ్మం | శుక్రవారం, నవంబర్ 13, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


దరఖాస్తుల పరిష్కారంలో
జాప్యం వద్దు



- 22ఏ దరఖాస్తుల్లో ఒక్కటీ పెండింగ్‌లో ఉండొద్దు..
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం!
- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
- జీవో 118, 76 అమలులో వేగం పెంచాలి.. వారానికోసారి సమీక్షలు
- యూఎల్‌సీ భూములపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి

హైదరాబాద్

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో - మిగతా3లో



వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవం రావాలి..
అప్పుడే వికసిత్ భారత్ సాధ్యం

- సాగును స్మార్ట్‌గా మార్చాలి.. రైతులకు మరింత సాధికారత కల్పించాలి
- వ్యవసాయ ఎగుమతుల విలువ రూ.4 లక్షల కోట్లకు పైనే.. అనుబంధ రంగాల్లోనూ భారీ వృద్ధి
- పాల ఉత్పత్తి 70 శాతం పెరిగింది.. మత్స్య సంపద, కోళ్ల పరిశ్రమలోనూ పురోగతి

ప్రజారోగ్యానికి
పెద్దపీట

- డిసెంబర్‌లోగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి..
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం!
- జూన్ 2 నాటికి మూడు టిమ్స్ ఆస్పత్రులు అందుబాటులోకి రావాలి
- ఒకేసారి నియామకాలు.. ఉద్యోగుల బదిలీలకు చర్యలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ పర్యవేక్షణతో బయోమెట్రిక్ హాజరు



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ నాటికి ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మూడు టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. మూడు టిమ్స్ ఆస్పత్రులకు ఒకేసారి నియామకాలు చేపట్టాలని, - మిగతా3లో

పెట్టుబడులను అడ్డుకునేందుకేనా?



- భారత్ సమ్మిట్‌పై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు..
- కాంగ్రెస్‌ది భారత వ్యతిరేక వైఖరి!
- ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు?
- దేశంపై విషం చిమ్మే వారికి వేదిక కల్పించడం దురదృష్టకరం
- రాహుల్ గాంధీకి విజన్ లేదు.. పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నమంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 'భారత్ సమ్మిట్'పై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంపై విషం చిమ్మే వ్యక్తులకు ఈ సమ్మిట్ వేదికగా మారడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని విమర్శించారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన భావజాలాలకు వేదిక కల్పించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీకి దేశ అభివృద్ధిపై - మిగతా3లో

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- ఏపీ, తమిళనాడు తీరాలకు వర్ష ముప్పు!
- నవంబర్ 13న అల్పపీడనం..
- 15 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- తుపానుగా మారితే 'అక్వాన్'గా నామకరణం..
- తీరం దిశపై ఇంకా స్పష్టత లేదు
- ఉత్తరాదిలో ఇంకా మొదలుకాని చలి తీవ్రత

దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు..



వాషింగ్టన్‌లో కాల్పులు.. వైట్ హౌస్ సమీపంలో మరోసారి కలకలం

మరో ఐదు నగరాల్లో
ఇందిరమ్మ టవర్లు

- డిసెంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోండి!
- అల్పాదాయ కుటుంబాలకు 2,400 ఫ్లాట్లు.. రూ.204 కోట్లతో నిర్మాణం
- రూ.10 వేల డిపాజిట్‌తో మీ సేవలో దరఖాస్తు
- ఒక్కో ఫ్లాట్ ధర రూ.8.5 లక్షలు.. లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్

రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని మరో ఐదు నగరాలకు విస్తరిస్తోంది. నిజామాబాద్, సల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ నగరాల్లో అల్పాదాయ కుటుంబాల కోసం ఫ్లాట్ల నిర్మించేందుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు తెలంగాణ హౌసింగ్ బోర్డు దరఖాస్తుల స్వీకరణకు - మిగతా3లో



శత్రువుకు కోలుకునే అవకాశం ఇవ్వొద్దు

- ఆకస్మిక దాడులను తిప్పికొట్టాలి
- ఆధునిక యుద్ధ తంత్రాలకు అనుగుణంగా త్రివిధ దళాలు సిద్ధం కావాలి
- డ్రోన్లు, క్షిపణులు, సైబర్ దాడులపై ప్రత్యేక వ్యూహాలు అవసరం
- ఆపరేషన్ సింధూర్‌లో ఐఏఎఫ్ పనితీరుపై రక్షణ మంత్రి ప్రశంసలు

లోక్‌సభ స్థానాల పెంపునకు
కేంద్రం కసరత్తు

- ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు సన్నాహాలు!
- మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా రాజ్యాంగ సవరణకు యత్నం
- 850 వరకు లోక్‌సభ స్థానాల పెంపుపై ప్రతిపాదనలు..
- దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలకు భరోసా ఇచ్చేలా కొత్త ముసాయిదా?
- బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం..
- సంఖ్యాబలం తమకు ఉందంటున్న ప్రభుత్వ వర్గాలు



గూఢచర్యం నెపంతో టెక్నాలజీ దిగ్బంధం..
అమెరికాపై నిప్పులు చెరిగిన చైనా

- ఎన్విడియా సీఈవోపై గూఢచర్యం ఆరోపణలను ఖండించిన చైనా
- టెక్నాలజీ ఆంక్షల కోసమే అమెరికా కుట్రలని బీజింగ్ వ్యాఖ్య
- వివాహేతర సంబంధం ఉన్నా భద్రతా ఉల్లంఘన జరగలేదన్న ఎన్విడియా
- ఈ వ్యవహారంపై ఎఫ్‌బీఐ విచారణ చేస్తోందన్న అధ్యక్షుడు ట్రంప్
- షెన్‌జెన్‌లో వచ్చే వారం జరగనున్న ట్రంప్, జిన్‌పింగ్ కీలక భేటీ

దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు



-మొదటిపేజీ తరువాయి

పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. 22ఏ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాల అమలు, దరఖాస్తుల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందులపై సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, రిజిస్ట్రార్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 22ఏ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. జీవో 118, జీవో 76లకు సంబంధించి మెమోలు జారీ చేసినట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ సంస్థల అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేసినట్లు పేర్కొన్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యలు, జీవో 59 అమలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి, అర్హమైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

జిల్లా స్థాయిలో వారానికోసారి సమీక్ష

22ఏ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం సమీక్ష నిర్వహించాలని పొంగులేటి ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలుకాని దరఖాస్తులను ఉన్నతస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యం వహించవద్దని, దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

యూఎల్‌సీ భూములపై వారం రోజుల్లో నివేదిక

అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి వివిధ కోర్టులు వెలువరించిన తుది తీర్పులు, ప్రభుత్వం తరపున దాఖలు చేసిన లేదా దాఖలు చేయాల్సిన స్పెషల్ లీవ్ పిటిషన్లు, ఇతర న్యాయపరమైన అంశాలపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని ఉన్నతస్థాయి కమిటీని మంత్రి ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి యూఎల్‌సీ భూముల క్రమబద్ధీకరణపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో యజమానుల ఇబ్బందులు

యూఎల్‌సీ, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేక మెమోరాండం నంబర్ 47934 జారీ చేసింది. అయినప్పటికీ యూఎల్‌సీ పరిధిలో ఉన్నట్లు కొత్తగా గుర్తించిన కొన్ని ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వం నుంచి వివిధ మార్గాల్లో కొనుగోలు చేసిన ఆస్తులు, వేలం అనంతరం లేఅవుట్లుగా మారిన భూములు, హెచ్ఎండీఏ అనుమతులతో అభివృద్ధి చేసిన లేఅవుట్లలోని ప్లాట్లు, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా క్రమబద్ధీకరించిన స్థలాలు సైతం 22ఏ జాబితాలో కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి. ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు భూములు కలిసివున్న సందర్భాల్లోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆయా భూముల యజమానులు రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

అర్హులైన భూ యజమానులకు ఊరట కల్పించడమే లక్ష్యం

ఏళ్ల తరబడి భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించి, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మరో ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్లు



-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియ ప్రారంభించింది. అర్హులైన వారు డిసెంబర్ 5వ తేదీలోగా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

ఐదు నగరాల్లో 2,400 ఫ్లాట్లు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో చేపడుతున్న ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ఇతర నగరాలకూ విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఐదు నగరాల్లోని హౌసింగ్ బోర్డు స్థలాల్లో సుమారు రూ.204 కోట్ల వ్యయంతో 2,400 ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నారు. తొలి విడతలో ఒక్కో నగరంలో 480 ఫ్లాట్ల చొప్పున జీ+5 అంతస్తుల భవనాలు నిర్మించనున్నారు.

రూ.8.5 లక్షలతో ఒక్కో ఫ్లాట్

ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.8.5 లక్షలు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ.5 లక్షలను ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద భరిస్తుంది. మిగిలిన రూ.3.5 లక్షలను లబ్ధిదారులు విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో రూ.100 ఫీజుతో పాటు రూ.10 వేల డిపాజిట్ చెల్లించాలి. మీ సేవ కేంద్రాల ద్వారా డిసెంబర్ 5 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు.

అర్హతలు ఇవే..

- సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక నివాసి అయి ఉండాలి.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలి.
- సంబంధిత కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా స్థలం ఉండకూడదు.
- అల్పాదాయ కుటుంబాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

360 డిగ్రీల యాప్‌తో పరిశీలన

దరఖాస్తుల పరిశీలనకు హౌసింగ్ బోర్డు ప్రత్యేకంగా రూపొందించిన 360 డిగ్రీల యాప్‌ను వినియోగించనుంది. మున్సిపల్, ట్రాన్స్‌కో తదితర శాఖల రికార్డులను పరిశీలించి దరఖాస్తుదారుల స్థానికత, ఆస్తుల వివరాలు, అర్హతలను నిర్ధారిస్తారు. అనంతరం అర్హులైన వారిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఎంపికైన వారి ఇళ్ల వద్దకు వెళ్లి అధికారులు క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తారు. అన్ని వివరాలు సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే ఫ్లాట్ కేటాయింపు పత్రాలు అందజేస్తారు.


విడతల వారీగా చెల్లింపులు

ఫ్లాట్ కోసం లబ్ధిదారులు మొత్తం రూ.3.5 లక్షలను విడతల వారీగా చెల్లించాలి. ఇప్పటికే చెల్లించిన రూ.10 వేల డిపాజిట్‌ను మినహాయించి, కేటాయింపు సమయంలో మరో రూ.90 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌సీసీ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష, నిర్మాణం తుది దశకు చేరుకున్నప్పుడు మరో రూ.లక్ష చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని ఫ్లాట్ అప్పగించే సమయంలో చెల్లించాల్సి ఉంటుంది.

డిసెంబర్ 9న శంకుస్థాపనకు ఏర్పాట్లు

డిసెంబర్ 9న ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తయితే వేలాది పేద, అల్పాదాయ కుటుంబాలకు సొంతింటి కల సాకారమయ్యే అవకాశం ఉంది.

సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వ్యక్తిగత డేటా
గుట్టురట్టు చేస్తున్న మొబైల్ యాప్‌లు



మనకు ఇష్టమైన సినిమాలను ఇంట్లో కూర్చొనే ఓటీటీలో చూస్తున్నాం. అలాగే మనకు కావలసిన వస్తువును ఆర్డర్ చేసి క్షణాల్లో డెలివరీ పొందుతున్నాం. ఫ్రెండ్స్ సహా ఇతర అప్‌డేట్స్, అవసరాల కోసం సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నాం. ఇలా ప్రతి ప్లాట్‌ఫామ్‌కు ఇచ్చే ఫోన్ నంబర్లు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు సురక్షితంగా ఉన్నాయా అనే డౌట్ చాలా మందికి వచ్చే ఉంటుంది. అయితే మీకు షాకింగ్‌న్యూస్!

ప్రపంచవ్యాప్తంగా అధికంగా వినియోగించే యాప్?లు 32 అంశాలపై డేటాను సేకరిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం ఓ ప్రైవేట్ సంస్థ చేసిన పరిశీలనల్లో వెలుగులోకి వచ్చింది. ఆ డేటాను బ్రోకర్లు బహిరంగ మార్కెట్లో ఉంచి బేరాలాడుతున్నట్లు తేలింది. ఎక్కువ ధర చెప్పిన వారికి ఆ డేటాను అమ్మి డబ్బు చేసుకుంటున్నారు.

రాజధానిలో జరుగుతున్న తంతు ఇదీ!

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రోజూ 10 నుంచి 15 సైబర్ క్రైమ్ కేసులు నమోదవుతున్నాయి. దీంట్లో బాధితులు మొత్తంగా సుమారు రూ.2 కోట్లు నష్టపోతున్నట్లు అంచనా వేస్తున్నారు. నష్టపోయిన వారంతా విద్యావంతులు, ఉద్యోగస్తులేనని తేలింది. యాప్?ల్లో అందిస్తున్న సమాచారాన్ని సులభంగా నమ్మి వారంతా ఆధార్?, పాన్?, బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేసి మోసగాళ్ల వలలో చిక్కుతున్నారు.

ట్రాక్ చేస్తున్న వివరాలు ఇవే!

మనం యాప్‌లలో నమోదు చేసే ఫోన్ నంబర్లని ప్రధానంగా ట్రాక్ చేస్తుంటారు. తర్వాత ఆర్థిక వివరాలను చేస్తున్నారు. వీటితోపాటు ఫిట్‌నెస్, ఆరోగ్యం, యూజర్ కంటెంట్, లొకేషన్, కొనుగోళ్లు, బ్రౌజింగ్ హిస్టరీ, యూసేజ్ డేటా అలాగే డయాగ్నస్టిక్స్‌ను ట్రాక్ చేస్తున్నారు. ఈ డేటాను అంతా ఎప్పటికప్పుడు సేకరిస్తూ నేరగాళ్లకు అమ్ముకోవటం పలువురికి అలవాటుగా మారింది. యాప్? ప్రైవసీని నమ్మి డేటాను ఎంటర్? చేస్తే దాని వెనక ఇంత మోసం జరుగుతుందన్న విషయం అందరికీ తెలియదు. అందుకే ఎంతోమంది డబ్బులు కోల్పోతున్నారు.

అత్యధిక డేటాను సేకరించే యాప్‌లు

అయితే మనకు సంబంధించిన డేటాను అధికంగా సేకరించే యాప్‌ల జాబితాలో ఫుడ్ డెలివరీ, ఫ్లైట్‌బుకింగ్, పీరియడ్ ట్రాకర్ సహా డేటింగ్, షాపింగ్, మెసేజింగ్, పర్సనల్ ఫైనాన్స్, స్ట్రీమింగ్, వీడియోకాల్స్, క్రిప్టో కరెన్సీ, జీపీఎస్ నావిగేషన్ వంటి యాప్‌లు ఉన్నాయి. ఈ యాప్‌లు అధికంగా డేటాను సేకరించి యూజర్లను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

బయటపడే మార్గాలు!

మన ఫోన్‌లో అధిక డేటాను వినియోగించే యాప్?ల పనితీరును ఎప్పటికప్పుడు గమనించాలని అధికారులు సూచించారు. యాప్స్‌కు సంబంధించి భద్రతా పరమైన జాగ్రత్తల గురించి ఆరా తీయాలి. డౌన్‌లోడ్ చేసే ముందు యాప్‌కు సంబంధించిన గోప్యత గురించి తెలుసుకోవాలి. ఏదైన యాప్‌కు మైక్రోఫోన్, కెమెరా, లొకేషన్‌కు అనుమతి ఇచ్చారనేది చెక్ చేసుకోవాలి. యాప్ పనిచేసేందుకు అవసరం లేని వాటిని అనుమతి ఇవ్వకూడదు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

అవసరమైన ఉద్యోగుల బదిలీలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. టిమ్స్ ఆస్పత్రుల్లో హౌస్‌కీపింగ్ సేవలను పూర్తిగా ఔట్‌సోర్సింగ్ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు.

నిమ్స్ నుంచి టిమ్స్‌కు రోగుల తరలింపు

నిమ్స్ ఆస్పత్రిలో పడకలు ఖాళీగా లేని పరిస్థితుల్లో రోగులను సనత్‌నగర్ టిమ్స్‌కు తరలించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. నిమ్స్, టిమ్స్ ఆస్పత్రుల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. సనత్‌నగర్ టిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యుల నియామకాలు జరిగే వరకు అవసరమైన వైద్యులను తాత్కాలికంగా బయట నుంచి నియమించుకోవాలని అధికారులకు సూచించారు. టిమ్స్ ఆస్పత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు 38 వేలకు పెంపు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకల సంఖ్యను గతంలో ఉన్న 30 వేల నుంచి 38 వేలకు పెంచినట్లు వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఒక్కో కుటుంబానికి అందించే వైద్య చికిత్సల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. టిమ్స్‌తో పాటు బోధన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియను ఏకకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

వైద్య సిబ్బంది హాజరుపై ఏఐ పర్యవేక్షణ

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును పర్యవేక్షించేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థతో కూడిన బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వైద్య సేవల్లో జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓపీ, ఐపీ సేవల్లో పెరుగుదలపై సంతృప్తి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔట్‌పేషెంట్ల (ఓపీ) సంఖ్య 7 కోట్ల నుంచి 9 కోట్లకు పెరగడం, ఇన్‌పేషెంట్ల (ఐపీ) సంఖ్య 23 లక్షల నుంచి 24.30 లక్షలకు చేరడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి గతంలో సగటున 3.9 శాతం నిధులు కేటాయించగా, గత మూడేళ్లుగా సగటున 4.8 శాతం కేటాయిస్తున్నట్లు వివరించారు.

13,401 నియామకాలు పూర్తి.. మరో 5,640 కొనసాగింపు

వైద్యారోగ్యశాఖలో వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది కలిపి గత మూడేళ్లలో 13,401 నియామకాలు పూర్తి చేసినట్లు సీఎం తెలిపారు. మరో 5,640 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్యశాఖకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక సదుపాయాల విస్తరణ, వైద్య సిబ్బంది నియామకాలు, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

పెట్టుబడులను అడ్డుకునేందుకేనా?



-మొదటిపేజీ తరువాయి

స్పష్టమైన విజన్ లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. భారత్‌కు పెట్టుబడులు రాకుండా అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధిని రాహుల్ గాంధీ ఎన్నడూ హర్షించలేదని మండిపడ్డారు.

ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రశ్నలు

కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడంపై తెలంగాణ ప్రభుత్వం సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, దాని ఉద్దేశం, పాల్గొంటున్న ప్రతినిధుల నేపథ్యంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

అందుబాటులోకి రానున్న రెట్రోఫిట్ ఎలక్ట్రిక్ బస్సులు
- ఒక్కసారి ఛార్జింగ్‌తో 250 కిలోమీటర్ల మేర ప్రయాణం



రవాణా రంగంలో కాలానికి అనుగుణంగా అనేక మార్పులు జరుగుతున్నాయి. ఆ ఎప్పటికప్పుడు కొత్త వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజారవాణా బస్సుల్లోనూ మార్పులొస్తున్నాయి. ఒకప్పుడు డీజిల్?తో నడిచే బస్సులు మాత్రమే అందుబాటులో ఉండేవి. అనంతరం ఎలక్ట్రిక్? వాహనాలు (ఈవీ) వచ్చాయి. హైదరాబాద్? నగరంలో ఈవీల అధికంగా సేవలు అందిస్తున్నాయి. పర్యావరణానికి కూడా మేలు చేస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం రెట్రో ఫిటింగ్ ప్రక్రియతో మరిన్ని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తోంది.

ఇప్పటికే పలు బస్సులు అందుబాటులోకి

ప్రస్తుతం ఈ రెట్రో ఫిటింగ్ ప్రక్రియ ఊపందుకుంది. ఉప్పల్?లో 200 బస్సులు, మియాపూర్ వర్క్?షాప్?లో 40 డీజిల్? బస్సులను ఎలక్ట్రిక్? బస్సులుగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే రెట్రో ఫిటింగ్ ప్రక్రియ పూర్తయ్యాక పదుల సంఖ్యలో బస్సులను రోడ్ల మీదకు తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్? పెడితే దాదాపు 250 కిలోమీటర్ల రేంజ్ (ప్రయాణ దూరం) ఉంటుందని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే ప్రక్రియలో వాటిలో 300 కిలోవాట్ల సామర్థ్యం గల అధునాతన లిథియం- ఆయాన్ బ్యాటరీ ప్యాక్‌లను అమర్చుతున్నారు.

బ్యాటరీల దీర్ఘకాలిక మన్నికను దృష్టిలో ఉంచుకుని ఛార్జింగ్‌ను 80 శాతానికి పరిమితం చేశారు. అయినా బస్సు 230 నుంచి 250 కిలోమీటర్ల వరకు సౌకర్యవంతంగా ప్రయాణించగలదని అధికారులు ధృవీకరించారు. ప్రతి కిలోమీటరుకు ఒక కిలోవాట్ కంటే తక్కువ విద్యుత్ వినియోగం అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల ఒక్కసారి పెట్టిన ఛార్జింగ్?తో నగరంలో రోజంతా బస్సును నడపడం సాధ్యమవుతుందని తెలిపారు.

సాధారణంగా డీజిల్ బస్సులో ప్రతి కిలోమీటరుకు రూ.80-85 ఖర్చవుతుండగా, ఈవీకి మారడం వల్ల ప్రతి కిలోమీటరు ప్రయాణ ఖర్చు నేరుగా రూ.20 వరకు తగ్గిందని చెబుతున్నారు. రద్దీ సమయాల్లో అవసరమైతే 45 నిమిషాల్లో ఛార్జింగ్ పూర్తి చేయగల ఆపర్చునిటీ ఛార్జింగ్? సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో రోడ్లపై ఈ బస్సులే కనిపించనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్య కారుడు గల్లంతు

సంగాల రిజర్వాయర్‌లో వలలో చిక్కుకుని ప్రమాదం.. గజ ఈతగాళ్లతో గాలింపు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు ధరూర్ మండలం సంగాల రిజర్వాయర్‌లో గల్లంతయ్యాడు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ధరూర్ పోలీసుల వివరాల ప్రకారం.. గద్వాల పట్టణానికి చెందిన వెంకటేష్(25) తన సోదరుడితో కలిసి చేపలు పట్టేందుకు సంగాల రిజర్వాయర్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో రిజర్వాయర్ మధ్యలో లోతైన ప్రాంతంలో చేపలు పడుతుండగా వలలో చిక్కుకుని నీటిలో గల్లంతయ్యాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, ధరూర్ ఎస్ఐ తారక సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సహాయంతో రిజర్వాయర్‌లో గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడి ఆచూకీ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు ఆందోళనగా ఎదురుచూస్తున్నారు.

అంతర్జాల వినియోగంలో అప్రమత్తతే రక్షణ

- **విద్యార్థులు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**
- **ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్**



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ నవంబర్ 12 2026: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో అంతర్జాలం, చరవాణి, చాట్‌జీపీటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు వాటిని సురక్షితంగా, అవసరమైన మేరకే ఉపయోగించాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అండ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్ సూచించారు.స్థానిక జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ భద్రత, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు వీలైనంత దూరంగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం పెంపొందించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువుల పట్ల గౌరవం, చదువుపట్ల అంకితభావం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. మంచి వ్యక్తిత్వ నిర్మాణం పాఠశాల స్థాయి నుంచే ప్రారంభం కావాలని, మంచి వ్యక్తుల ద్వారానే మంచి సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక దాడులు, బాలలు మరియు మానవ అక్రమ రవాణా, సైబర్ భద్రత, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఎయిడ్ సంస్థ టీమ్ మెంబర్ భాస్కర్, ఉపాధ్యాయులు నంద్య, నాగేశ్వరరావు, పార్థసారథి, ఉపేందర్, పుల్లయ్య, రామారావు, సైదులు, ఝాన్సీ, లక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

1,100 మంది విద్యార్థులతో 'ఖేలో -- జీతో 20026' సంబరాలు!

- **27 పాఠశాలల భాగస్వామ్యం.. విజేతలకు నగదు**
- **బహుమతులు, పతకాలు.. విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు**

సి కె న్యూస్ ప్రతినిది కాప్రా:





బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, ప్రతిభను ప్రోత్సహించేందుకు రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అంతర్ పాఠశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నారు. 'ఖేలో -- జీతో' పేరుతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయి. మేడ్చల్ జిల్లాలోని 27 పాఠశాలలకు చెందిన సుమారు 1,100 మంది విద్యార్థులు ఇందులో పాల్గొననున్నారు.

వివిధ విభాగాల్లో పోటీలు..

బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, క్విజ్, నృత్యం, గానం తదితర పోటీలు నిర్వహించనుండగా, బాలురకు ప్రత్యేకంగా క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా, సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేలా పోటీలను రూపొందించారు. ఆయా విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.2,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,500, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,000 నగదు బహుమతులు అందజేయనున్నారు. విజేతలకు పతకాలు, పాఠశాలలకు షీల్డులు ప్రదానం చేయడంతో పాటు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ప్రత్యేక కప్ అందజేయనున్నారు.

విద్యార్థుల సౌకర్యాలకు పెద్దపీట..

ఈ సందర్భంగా రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రేపాక సత్యనారాయణ మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంచినీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్లు వంటి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) నుంచి అధిక సంఖ్యలో వాలంటీర్లను నియమించడంతో పాటు, క్రీడా కోచ్‌ల పర్యవేక్షణలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యార్థుల సౌకర్యాలు, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

14న బహుమతి ప్రదానోత్సవం..

ఈ నెల 12, 13 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనుండగా, 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు బహుమతి ప్రదానోత్సవం, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మౌలాలి హెచ్‌బీ కాలనీలోని మొదటి ఫేజ్ ప్లే గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. విద్యార్థులకు క్రీడలు, చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

బస్సుల కోసం విద్యార్థుల పోరుబాట

- **సమయపాలన లేని ఆర్టీసీ సర్వీసులతో చదువులకు ఆటంకం**
- **అదనపు బస్సులు నడపాలని ఏఐఎస్ఎఫ్ ఆందోళన**
- **ఏన్మూర్ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి.. అధికారులకు వినతి**

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ నవంబర్ 12 2026: విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసుల సమయాలను మార్చడంతో పాటు అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బూర మనోజ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఏన్మూర్ మండల సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి, స్థానిక ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా బూర మనోజ్ మాట్లాడుతూ.. కళాశాలల నుంచి విద్యార్థులు బయటకు వచ్చేలోపే ఆర్టీసీ బస్సులు వెళ్లిపోతుండటంతో దూర ప్రాంత గ్రామాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సరైన సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థిక భారంతో పాటు ప్రయాణ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.
ముఖ్యంగా ఏన్మూర్ మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం బస్సు వేళలను పునఃసమీక్షించాలని కోరారు. ఏన్మూర్ నుంచి తిమ్మరావుపేట, ముచ్చర్ల మీదుగా ఖమ్మం వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసుల సమయాలను విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని, సాయంత్రం 4:30 గంటలకు ఏన్మూర్ సెంటర్‌లో బస్సు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.



ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, జిల్లా సమితి నాయకులు ధనుష్ కోటి, సాయి వినయ్, నవీన్, విష్ణు, మేఘన, దివ్య, జ్యోతి, భార్గవి, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడి ఆయాల పోస్టులు ఎప్పుడు

- **అంగన్ వాడిలో ఆయాలు లేక, చిన్నారులకు తిప్పలు,**
- **అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ బాధ్యతలు,**
- **మూతపడుతున్న కేంద్రాలు ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్న పిల్లలు,**
- **అంగన్వాడి టీచర్ల తిప్పలు పట్టించుకోని ప్రభుత్వం,**
- **పిల్లలను అంగనివాడు కేంద్రాల్లో చేర్పించుకోకుంటే టీచర్లకు నోటీసులు అంటూ ప్రభుత్వం నుంచి ఒత్తిడి**
- **ఆయాల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి,**

(సీ కే న్యూస్) చేగుంట :తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడి కేంద్రాలలో ఆయాలు లేక అంగన్వాడీ కేంద్రాల దుస్థితికి మరో కారణం వెలుగులోకి వచ్చింది. అంగన్వాడీ టీచర్లకు అప్పటికే మీటింగులతో పని భారం, సెక్టార్ మీటింగ్ లు, ప్రాజెక్టు మీటింగు లు, ఉండగా, ఇప్పుడు మరో బిఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్) బాధ్యతలను,కూడా అప్పగించడంతో పరిస్థితి మరింత దిగజారింది.
ఆయాలు లేరు, చాలా కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.టీచర్లకు అదనపు పనులు, టీచర్లకు రోజూ మీటింగులు, ఇప్పుడు బిఎల్ఓ డ్యూటీలో భాగంగా ఓటర్ లిస్టు సవరణ, ఇంటింటి సర్వే పనులు అప్పగించారు.
ఫలితం టీచర్ బయటి డ్యూటీకి వెళ్తే కేంద్రానికి తాళం పడుతుంది,దీంతో పిల్లల స్ట్రెంత్ (హాజరు) గణనీయంగా తగ్గిపోతోంది. తమ పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని



భావించిన తండ్రులు, ప్రభుత్వ అంగన్వాడీలను వదిలి ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.

ప్రభుత్వానికి,ప్రజల సూటి ప్రశ్న,

పసి పిల్లలకు అక్షరాలు, పోషణ అందించాల్సిన టీచర్లతో ఎన్నికల డ్యూటీలు, బిఎల్ఓ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఖాళీ ఆయా పోస్టులను భర్తీ చేయకుండా, ఉన్న టీచర్లపై ఇంత భారం మోపితే పేద పిల్లల చదువు ఏం కావాలి?ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు స్పందించి, అంగన్వాడీ టీచర్లను కేవలం పిల్లల సంరక్షణకే పరిమితం చేసి,
బిఎల్ఓ బాధ్యతల నుండి తప్పించాలని, వెంటనే ఆయాలను నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి -- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి



నవంబర్ (12) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి -- చిరంజీవి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వరి పంట పండించిన రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు.
రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంట పండిస్తే, పంట చేతికి వచ్చిన సమయంలో ధాన్యం కొ .నుగోళ్లలో జాప్యం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.
ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన గన్నీ సంచులు, రవాణా సౌకర్యాలు, కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.
ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు.
రైతుల కష్టాన్ని గుర్తించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతుల పట్ల చిన్నచూపు చూడకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి.
ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

దీ.=.ం.పార్టీలో చేరిన కుమారి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఆడెపు రవి..



సికె.న్యూస్. నేరడిగొండ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిక
బోత్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితులై కుమారి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఆడెపు రవి, వార్డు సభ్యులు మెస్రం సంబు, ఓర్స సాయి, నదేడా రవి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.!!
ఈ రోజు గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారి సమక్షంలో వారు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గారు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు.!!

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేపడతామని ప్రతిజ్ఞ,

- **గ్రామపంచాయతీ పాలకవర్గం,కర్నాల్ పల్లిలో ఎల్ నీ నో పై గ్రామ సభ,**



సీ కే న్యూస్ /చేగుంట: చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామపంచాయతీలో గురువారం నాడు ఎల్ నినో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ దుర్గాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం, వాతావరణ మార్పులు, తాగునీటి ఎద్దడి నివారణ, నీటి సంరక్షణ, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.
వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.
ఏపీఓ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు తప్పకుండా నిర్మించుకో వాలని వాటి గురించి వివరించారు. ఐదు ఎకరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయబడినది తెలియజేశారు. జాబ్ కార్డు లేని వారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేయగలరని ఎంపీడీవో తెలియజేశారు. ఉపాధి హామీ ద్వారా లబ్ధిదారులకు పనులు చాలా ఉన్నాయని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏపీవో శ్వేత, ఎంపీవో ప్రకాష్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి పుష్పలత, గ్రామ సర్పంచ్ దుర్గాదేవి, ఉప సర్పంచ్ శివకుమార్, మరియు పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘ మహిళలు, గ్రామస్తులు మరియుతదితరులు పాల్గొన్నారు.

జవ్వాజి సామ్రాజ్యం గారి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు



మధిర నవంబర్ 12(సికె న్యూస్) మధిర పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జవ్వాజి సామ్రాజ్యం దశదినకర్మ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగాలి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీ వి, సెక్రటరీ అరుణ్, చారు గుండ్ల నరసింహారావు, మహంకాళి శ్రీనివాసరావు, పవన్ కళ్యాణ్ , మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య

సి కె న్యూస్ నవంబర్ 12 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ మండలంలోని సుస్మిత గార్డెన్స్‌లో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ధర్మసాగర్, రాంపూర్ గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ.19.43 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు, 27 మంది లబ్ధిదారులకు రూ.27.03 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే తుర్కకాశ గ్రామానికి చెందిన 15 మంది మైనారిటీ లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువైన వివిధ రకాల టూల్ కిట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య పంపిణీ చేశారు.

ధర్మసాగర్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద మొత్తం 729 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఇందులో 370 మంది వితంతువులకు రూ.7,45,920, 209 మంది దివ్యాంగులకు రూ.8,39,344, 44 మంది ఒంటరి మహిళలకు రూ.88,704, 102 మంది గీత కార్మికులకు రూ.2,05,632, నలుగురు చేనేత కార్మికులకు రూ.8,064 చొప్పున నెలవారీ పింఛన్లు అందనున్నాయి. మొత్తం రూ.18,87,664 ప్రతి నెలా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.

అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు పింఛన్ల కోసం నాలుగైదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఐదు కేటగిరీల్లో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల పింఛన్లు మంజూరు చేసిందని, ఇప్పటికే ఉన్న పింఛన్లతో కలిపి సుమారు 45 లక్షల మందికి ఏటా రూ.12 వేల కోట్లతో పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇంకా అర్హులు ఎవరైనా మిగిలిపోతే సర్పంచులు, ఎంపీడీవోలు గుర్తించి దరఖాస్తులు చేయించాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు కళ్లముందే కనిపిస్తున్నా కొందరు రాజకీయ అక్కసుతో విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. అధికారం కోల్పోయామన్న అసహనంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని విమర్శించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలకు ఆశ చూపిన వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లోకి వెళ్లి సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్ల అమలును పరిశీలించాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాజకీయ ఉనికి కోసం అబద్ధపు ప్రచారాలు చేసే ప్రతిపక్షాలకు ప్రజలే సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి గత మూడేళ్లలో సుమారు రూ.1,600 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు కడియం శ్రీహరి తెలిపారు. అండర్‌గ్రౌండ్ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన లక్ష్యమని తెలిపారు.

తదనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ చారిత్రక పాత్ర ఉందని, రాజీవ్‌గాంధీ ఆశయాలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు చట్టబద్ధత కల్పించారని గుర్తుచేశారు. మహిళలకు సర్పంచులుగా అవకాశాలు వచ్చినప్పుడు వారి భర్తలు వారినే స్వతంత్రంగా బాధ్యతలు నిర్వహించేలా ప్రోత్సహించాలని సూచించారు.

బీఆర్ఎస్ కుటుంబంలోని పరిణామాలను ప్రస్తావిస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘాటుగా స్పందించారు. సొంత కుటుంబానికి చెందిన మహిళే బయటకు వచ్చి తమ కుటుంబంలోని వ్యక్తులపై, రాష్ట్రాన్ని దోచుకున్నారంటూ ఆరోపణలు చేస్తున్న పరిస్థితిని ప్రజలు గమనించాలని అన్నారు. ఇంటి విషయాలను సాధారణంగా బయటపెట్టని మహిళే ఇంతలా మాట్లాడుతోందంటే ఆమె ఆవేదనను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. మరోవైపు సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రతికూల ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని, గ్రామగ్రామాన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, మైనారిటీల హక్కుల రక్షణకు లౌకిక శక్తులను బలోపేతం చేయాలని, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి, హనుమకొండ డీఆర్‌డీవో శ్రీనివాస్, తహసీల్దార్ భావ్ సింగ్, ఎంపీడీవో అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, పింఛన్ల లబ్ధిదారులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామ కాంగ్రెస్ కమిటీల రద్దు..

- నూతన కమిటీల ఏర్పాటుకు కసరత్తు!
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) నవంబర్ 12 :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బోయ దేవేందర్ ప్రకటించారు.మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 16-11-2026 నుంచి మండలంలోని 26 గ్రామాల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీకి నిబద్ధతతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఈద్దుల మస్తాన్ బాబు,
ఆందోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అర్ద వెంకటరెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఆసరా అందించడమే లక్ష్యంగా ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ -- బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!



సికెన్యూస్.బోథ్ పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ ఎంతో అండగా నిలుస్తుందని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు అన్నారు.
ఈ రోజు బోత్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో బోత్ మండలానికి చెందిన వివిధ గ్రామాల 552 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డుల ప్రొసీడింగ్స్‌ను గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు అందజేశారు.!!
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం ముఖ్యమని, ఆసరా పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.!!

జవ్వాజి సామ్రాజ్యం, చేకూరి కోటేశ్వరరావులకు ఘన నివాళులు...

- దశదినకర్మకు హాజరై చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కర్నాటి రామారావు.





మధిర నవంబర్ 12(సికె న్యూస్)
మధిరఈనాడు సీనియర్ జర్నలిస్ట్ యడ్లపల్లి శ్రీనివాసరావు అత్తగారు జవ్వాజి సామ్రాజ్యం, చేకూరి కోటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమానికి కృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంగర మురళి , యడ్లపల్లి రామకృష్ణ , నకిరికంటి గోవింద్,గంగాధర్ రావు , చేకూరు శ్రీనివాసరావు కిలారు కామేశ్వరరావులు పాల్గొన్నారు.

జవ్వాజి సామ్రాజ్యం గారికి నివాళులు అర్పించిన మాజీ మున్సిపాలిటీ చైర్పర్సన్ మొండితోక నాగరాణి. మధిర



నవంబర్ 12(సికె న్యూస్).
మధిర ఈనాడు రిపోర్టర్ యడ్లపల్లి.శ్రీనివాస రావు అత్త జవ్వాజి .సామ్రాజ్యం దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మధిరను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం





- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత
- మధిర పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం.
- పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక వాట్సాప్ వ్యవస్థ, స్వచ్ఛ ఏఐ సాంకేతికత అందుబాటులోకి.
- వేసవిలో నీటి ఎద్దడి నివారణకు వైరా నది నుంచి నూతన పైప్‌లైన్‌ల ఏర్పాటు, పార్కుల ఆధునీకరణ

మధిరనవంబర్12(సికె న్యూస్). మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లోనూఅగ్రగామిగా,ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ కర్తవ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత అన్నారు.గురువారం ఆమె అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పట్టణాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు కీలక తీర్మానాలకు సభ్యులందరూ ఏకగ్రీవ ఆమోదముద్రవేశారు.సమావేశం ముగిసిన అనంతరం చైర్పర్సన్ సుజాతమాట్లాడారు.మున్సిపాలిటీని ఆర్థికంగా మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలో అసైన్మెంట్ కానిఆస్తులను,ఆన్‌లైన్ కాని అనధికార నల్లా కనెక్షన్లను గుర్తించి క్రమబద్ధీకరించేందుకు ఇంటింటి సర్వేను ముమ్మరం చేసినట్లు వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. బయో మైనింగ్ పనుల వేగవంతం,వ్యర్థాల శుద్ధికి ఆధునిక యంత్రాల సమకూర్పుతో పాటు పారిశుధ్య వాహనాల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.పౌరుల ఫిర్యాదుల తక్షణ పరిష్కారం కోసం ప్రత్యేక వాట్సాప్ వ్యవస్థను,పారిశుధ్య పనుల పర్యవేక్షణకు అత్యాధునిక స్వచ్ఛ ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు.రానున్న కాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేశామని సామినేని సుజాత పేర్కొన్నారు.బోర్లు మరియు మోటార్ల మరమ్మతు పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేయూత నూతన పెన్షన్ల పంపిణీ

సికె.న్యూస్.బోథ్
ఏడేళ్ల నిరీక్షణకు తెరదించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్
బోథ్ మండల కేంద్రంలో గురువారం చేయూత పథకం కింద నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 552 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.గత ఏడు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తూ, ప్రతి అధికారి వద్దకు, ప్రతి ప్రజాప్రతినిధి వద్దకు వెళ్లి దరఖాస్తులు అందజేస్తూ తమ సమస్యను విన్నవించుకున్న పేద ప్రజల నిరీక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరదించిందని బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ పేర్కొన్నారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఎన్నో ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూసిన వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు నిరాశ నిస్పృహలకు గురయ్యారని తెలిపారు. అలాంటి వారికి ప్రజా ప్రభుత్వం చేయూతనిస్తూ పెద్ద ఎత్తున నూతన పెన్షన్లు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులకు పెన్షన్ మంజూరు కాకపోతే వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, సన్నీ రెడ్డి తదితరులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో దూదేకుల సమాజ కోసం

- ప్రత్యేక కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ముస్లిం దూదేకుల సంఘం యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పాషా డిమాండ్



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు ,తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ఆర్థిక, సామాజక, విద్యారంగాలలో వెనుకబడిన దూదేకుల (పింజారి, నూబాఫ్, లడఫ్) ముస్లిం మైనారిటీ ఉపకులాల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే 'ప్రత్యేక దూదేకుల కార్పొరేషన్'ను ఏర్పాటు చేయాలని దూదేకుల సంఘం యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.చారిత్రాత్మకంగా, సాంస్కృతికంగా సమాజంలో వివిధ రంగాల అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన దూదేకుల సమాజం, నేటికీ అనేక ప్రాంతాలలో సరైన ఉపాధి అవకాశాలు లేక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, జనాభా ప్రాతిపదికన మరియు ప్రత్యేక కులాలవారీగా తగిన ప్రాతినిధ్యం దక్కక దూదేకుల వర్ణాలు ఇంకా వెనుకబాటల్లోనే ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, దూదేకుల కార్పొరేషన్ను ఏర్పాటు చేసే దిశగా త్వరలోనే చొరవ తీసుకోవాలని కోరుతున్నాము.

ప్రధాన డిమాండ్లు :

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు: దూదేకుల, పింజారి,
నూబాఫ్, లడఫ్ వర్గాల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేకంగా బక కార్పొరేషను ఏర్పాటు చేసే, తగిన బడ్జెట్ కేటాయించాలిసబ్సిడీ రుణాలు ఉ ఉపాధి : స్వయం ఉపాధి కల్పన కోసం యువతకు భారీ సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయాలి.

విద్యా, ఉద్యోగ అవకాశాలు : పేద విద్యార్థులకు నాణ్యమైన
గురుకుల విద్యతో పాటు, ఉన్నత చదువులు మరియు విదేశీ విద్య కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి.

రాజకీయ ఉ నామినేటెడ్ పదవులలో ప్రాతినిధ్యం: చట్టసభలలో మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో తగిన ప్రాతినిధ్యం కల్పించి రాజకీయంగానూ ఆదుకోవాలి వారు కోరారు.

దెందుకూరు గ్రామ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ!

। దెందుకూరు గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరు.. ఏర్పాటు పనులు ప్రారంభం



మధిర నవంబర్ 12(సికె న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషి, చొరవతో దెందుకూరు గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయి. ఈ విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట వెంకటకృష్ణ, దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లిశ్రీనివాసరావులి,ప్రారంభించార

మధిర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దెందుకూరు గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామ ప్రజల విద్యుత్ అవసరాలను గుర్తించి 220 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించడం గ్రామ అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక చొరవకు నిదర్శనంగా నిలుస్తోంది.దెందుకూరు గ్రామ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క సహకారం, ప్రత్యేక చొరవతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి ఏర్పాటు పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి.

సికె.న్యూస్..ఆదిలాబాద్

ూూఖజ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్

ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రిమ్స్ కరోనా ూూ ముందు ూూఖజ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, యూనియన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల శివన్న, డోంగ్రే చందు ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రిమ్స్ మరియు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కాంట్రాక్టు కార్మికులతో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి ూూఖజ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మీడియాతో మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నిరంతరం సేవలందిస్తూ, ఆసుపత్రుల పరిశుభ్రత, రోగుల సంరక్షణ, భద్రత వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు తెగించి కరోనా సమయంలోనూ, ఇతర అత్యవసర పరిస్థితుల్లోనూ విధులు నిర్వహించిన కార్మికులకు నేటికీ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దారుణమన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు.

కార్మికుల ప్రధాన డిమాండ్లు:

1. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర కాంట్రాక్టు కార్మికులందరినీ



వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

2. ప్రతి కార్మికునికి నెలకు కనీసం రూ.26,000 వేతనం చెల్లించాలి.

3. జాతీయ పండుగ సెలవులతో పాటు సంవత్సరానికి 25 రోజుల ఆర్జిత సెలవులు కల్పించాలి.

4. సంవత్సరంలోని 12 నెలల వేతనంతో పాటు ఒక నెల వేతనాన్ని బోనస్ రూపంలో చెల్లించాలి.

5. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు, చట్టబద్ధమైన కార్మిక హక్కులు కల్పించాలి.

ఈ డిమాండ్లన్నింటినీ ఈ నెల 28వ తేదీలోపు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవంబర్ 28వ తేదీ తర్వాత ఎప్పుడైనా కార్మికులందరూ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్మికుల సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని, వారి న్యాయమైన హక్కులను సాధించుకునే వరకు ూూఖజ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జి. సంగీత, ఎం.డి. ఖాసీం, నిట్యాడి నగేష్, ఎం.డి. ముజీబ్, కె. లక్ష్మి, సైఫ్ ఖాన్, గణపతి లక్ష్మి, రాకేష్, పోలసాని వెంకటేష్, ఇర్ఫాన్ ఖాన్, రజనీకాంత్, ఇక్బాల్, పద్మ, డి. లక్ష్మి, సైఫ్, రాధ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

జవ్వాజి సామ్రాజ్యం గారి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర నవంబర్ 12(సికె న్యూస్) మధిర పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జవ్వాజి సామ్రాజ్యం దశదినకర్మ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్‌లి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లులి, కౌన్సిలర్లు బాణావత్ వెంకటరమణ నాయక్, ధారా నాగార్జునలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా డేవిడ్, దోర్నాల నాగమురళి, బాలు నాయక్, లక్ష్మారెడ్డి, మైలవరపు చక్రి, గద్దల నాని, గద్దల రాజాలి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహనలి మండలస్థాయి పోటీలు!





సికె న్యూస్ నవంబర్ 12 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు ఎంపీయూపీఎస్ కొత్తగూడ పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వక్తృత్వంలో కేజీబీవీ పోలారం విద్యార్థిని ఎం. అక్షయ ప్రథమ స్థానం సాధించగా, టీజీ డబ్ల్యూ ఆర్ మోడల్ స్కూల్ కొత్తగూడ కు చెందిన ఎస్. శ్రీకాంత్, ద్వితీయ బహుమతి గెలుపొందారు క్విజ్‌లో పోగుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల బృందం హెచ్ ప్రభాస్. కే. జయశంకర్ ప్రథమ బహుమతి సాధించారు,్గనూ ఎద్దులపల్లి కి చెందిన ఏ హేమంత్ ఏ క్రీస్తు బృందం ద్వితీయ బహుమతి గెలుపొందారు

విజేతలు త్వరలో ములుగు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని ఎంఈఓ జి. లక్ష్మీనారాయణ పర్యవేక్షించగా, జి వేణు, టి. రమేష్, ఎ. కోటేశ్వరరావు, కవిత, తహసీల్దార్ రాజు,విజేతలను అభినందించారుచిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలు.. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా విద్యార్థులు ఎదగాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యం.

జవ్వాజి సామ్రాజ్యం దశదినకర్మకు హాజరైన మధిర స్విమ్మర్స్



మధిర నవంబర్ 12(సికె న్యూస్)మధిర శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నందు ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ యడ్లపల్లి శ్రీనివాసరావు అత్త దశదినకర్మకు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు హాజరై వారి చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు

నివాళులర్పించిన వారిలో పల్లపోతుల ప్రసాద్ జంగా శ్రీనివాస్ రెడ్డి చెరుకూరి కృష్ణారావు మార్నీడి దిలీప్ వెలివెల శ్రీధర్ లింగంపల్లి అప్పారావు శీలం శ్రీనివాసరెడ్డి ఇన్ స్టైల్ రాము కలర్స్ పాషా వేమిరెడ్డి పిచ్చిరెడ్డి (ఫైర్) నీరుకొండ మురళి జానకిరామ్ రెడ్డి వై నాగేశ్వరరావు కటికల కృష్ణారెడ్డి వట్టే సైదులు షేక్ జానీ లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు, వేయాలి,

నూనెగింజల సాగుపై రైతులు మొగ్గు చూపాలి.

సీ కే న్యూస్:చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని చేగుంట మండలం లోని అనంతసాగర్ గ్రామసభ లో జిల్లా వ్యవసాయధికారి దేవుకుమార్ సూచించారు.నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, సజ్జ, కంది, పెసర, మినుము, శనగ వంటి పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

అదేవిధంగా వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి నూనెగింజల పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలుపటం జరిగింది.అంతేకాకుండా, దీర్ఘకాలిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న ఆయిల్ పామ్ సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలి. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, తగినంత నీటి వసతి ఉన్న రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు తీసుకొని సాగు చేపట్టాలని వారు కోరారు, ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో



బాలలక్ష్మి,ఎంపీడీవో చిన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ వి. శ్రీధర్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు మెంబెర్స్, ఏంఏవో, ఇరిగేషన్ ఏఈ,ఎలక్ట్రిసిటీ ఏఈ, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, ఏపీవో, ఏఈఓ, రైతులు ప్రజలు పాల్గొన్నారు,

ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన గార్ల బయ్యారం ఆశా కార్యకర్తలు



సికె న్యూస్ నవంబర్ 12 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి మహబూబాబాద్ జిల్లా గార్ల బయ్యారం మండలాల్లో

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలు డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమ్మె నోటీసు అందజేశారు గత 20 ఏళ్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, రూ. 50 లక్షల జీవిత బీమా, రూ. 5 లక్షల ఆరోగ్య బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రసూతి సెలవులు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. గతంలో పలుమార్లు ఆందోళనలు చేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిరవధిక సమ్మెకు నిర్ణయించినట్లు నోటీసులో పేర్కొన్నారు.

ముల్లాపూర్ తాండాను కబళిస్తున్న కాలుష్య కంపెనీ

ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, పంటలకు ముప్పు

కంపెనీ సీజ్ చేయాలని గ్రామస్తుల డిమాండ్

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సికే న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం ముల్లాపూర్ తాండా గ్రామంలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. మినరల్ వాటర్ ప్లాంట్ పేరుతో నడుస్తున్న ప్లాస్టిక్ కంపెనీ వల్ల గ్రామం మొత్తం కాలుష్య కోరల్లో చిక్కుకుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలోని 18 సర్వే నెంబర్ లో బాలాజీ, రారెడ్డి అనే వ్యక్తులు మినరల్ వాటర్ ప్లాంట్ పేరుతో ప్లాస్టిక్ కంపెనీ ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొదట్లో చిన్నగా మొదలైన ఈ కంపెనీ ఇప్పుడు పెద్ద ఎత్తున విస్తరించి, గ్రామానికి పెను ముప్పుగా,మారిందని,చెబుతున్నారు.కాలుష్యంతో నాశనమవుతున్న భూమి, నీరు,కంపెనీ నుంచి వెలువడుతున్న స్ట్రాంగ్ కెమికల్, వ్యర్థాల వల్ల భూమి కాలుష్యానికి గురవుతోందని, భూగర్భ జలాలు,పూర్తిగా,నాశనం,అవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి పనికిరాని విధంగా నీరు కలుషితమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజలు, పశువులు, పంటలకు నష్టం

కెమికల్ వాసన, కాలుష్యం వల్ల తాండా ప్రజలు తీవ్ర



అనారోగ్యానికి గురవుతున్నారని, చాలా మంది ఆస్పత్రుల పాలవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పశువులు కూడా ఇబ్బంది పడుతున్నాయని, వ్యవసాయ పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

వీూణూ కి వినతి పత్రం

ఈ నేపథ్యంలో ూూూ తాలూకా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మిట్టూ నాయక్, ఎర్రోళ్ల జగన్, శ్రీను, మహేందర్, శంకర్, రాజు తదితరులు గురువారం వీూణూ కి వినతి పత్రం అందజేశారు. వెంటనే విచారణ జరిపి, కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్తుల ఫిర్యాదుపై అధికారులు ఎలా స్పందిస్తారో, కంపెనీపై చర్యలు తీసుకుంటారో చూడాలి.

సీతంపేట ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్

అధ్యక్షునిగా నారాపోగు ప్రవీణ్ మాదిగ.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.శ్రీ పద్మ మంద కృష్ణ మాదిగ అన్న ఆదేశానుసారం... ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నాయకుల సమన్వయంతో...
రాష్ట్రంలో,ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో, ప్రతి మాదిగ గ్రామాల్లో మరియు ప్రతి విద్యా సంస్థల్లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఖీ) కమిటీ ల నియమాలు ఏర్పాటు చెయ్యాలి అని నిర్ణయించడం జరిగింది...ఈ క్రమంలో భాగంగా
చింతకాని మండల, సీతంపేట గ్రామం లోని మాదిగ విద్యార్థుల సమక్షంలో... మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక ప్రక్రియ జరిగింది.
ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పీడియాల సురేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నారపోగు నాగేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ ..
భవిష్యత్తు రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల సమస్యలకు మీఖీ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పోరాడాలని పీడిత కులాల గొంతుకగా మీఖీ మారాలని ,అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలబడాలని అవసరమైతే మంద కృష్ణ మాదిగ గారిలా ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు... ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వార చదువుకొని ఉద్యోగాలు పొందాలని అన్నారు .. రాంబాబు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ వచ్చిందని, దాని ఫలితంగా మాదిగ విద్యార్థులకు ఎంబిబిఎస్ బిటెక్ సీట్లు వచ్చాయని రాబోయే నోటిఫికేషన్లు లో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగల వాటా మాదిగల పై ఉంటుందని అన్నారు..
మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ కమిటీలో భాగంగా
అధ్యక్షుడిగా నారాపోగు ప్రవీణ్ మాదిగ , ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల నాయకులు జొన్నలగడ్డ పుల్లారావు ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ అధికార ప్రతినిధి నారపోగు విషు మాదిగ , ప్రధాన కార్యదర్శి పీడియాల విజయ్ మాదిగ, ప్రచార కార్యదర్శి , నారాపోగు నరసింహారావు మాదిగ,కమిటీ సభ్యులుగా నారపోగు మధు మాదిగ, నారపోగు గణేష్ మాదిగ నారా పోగు ప్రణీత్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు.

బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి:: జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శిరీష



మహబూబాబాద్,నవంబర్.12 మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)లో కళాశాల ప్రిన్సిపాల్ సదానందం అధ్యక్షతన, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, భేటీ బచావో -- భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి శిరీష మాట్లాడుతూ, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు.
అనంతరం బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా బాలికలకు బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం, లింగ వివక్షత, మహిళా సాధికారత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండటంతో పాటు, సమాజంలో మహిళల పట్ల సమానత్వ భావన పెంపొందించుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్ట్ అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యారాణి, కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.
డి.పి.ఆర్.ఓ, మహాబూబాబాద్ చే జారీచేయనైనది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాను హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు కర్నూలు జిల్లా దిన్నేదేవరపాడు గ్రామంలో రాగమయూరి రిసార్ట్స్ లో మిట్టదొడ్డి మాజీ ఎంపీటీసీ కే. నాగరాజు కుమార్తె పావని వెడ్స్ జస్వంత్ ఆచారి ల వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు....వీరి వెంట,సర్పంచు దేవిడ్,ఉప సర్పంచు బాసు గోపాల్,శ్రీరాములు,బాబు,లోకేష్, బసప్ప,బత్తలయ్య, బాసు బొజ్జయ్య నాయుడు,రవి కుమార్,రాము,వీరేష్, రాజు,మరియు తదితరులు ఉన్నారు....



ప్రతి కేసు నందు నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు జరగాలి

- విధులలో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.
- పోలీస్ యూనిఫామ్ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెంచుతుంది.
- ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- దొంగతనాలు, ఆర్థిక నేరాలు జరగకుండా, రాయితీ బియ్యం తరలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- పట్టణంలో నమోదైన ప్రతి ఒక్క కేసు వివరాలను క్షుణ్ణంగా పరిశీలన
- వార్షిక తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్. ప్రతినిధి..అదిలాబాద్ ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు 2 టౌన్ సిఐ కె నాగరాజు జిల్లా ఎస్పీ ని ఆహ్వానించారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై విచారించారు. రిసెప్షన్ సెంటర్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వెంటనే దర్యాప్తు అధికారులను నియమించి విచారణ చేపట్టాలన్నారు. పట్టణంలో వార్డు పోలీస్ ఆఫీసర్ ప్రతిరోజు సంచరిస్తూ ఆసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని రాబట్టాలన్నారు. డయల్ హండ్రెడ్ వ్యవస్థను పాడు చేసేలా వ్యవహరించే వారిపై ఈ పెట్టి కేసులు నమోదు చేస్తూ చట్టప్రకారం వ్యవహరించాలని తెలిపారు. సిబ్బందితో మాట్లాడుతూ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ప్రజలతో నీతి నిజాయితీతో నడుచుకోవాలని, విధులలో సమయపాలన, క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని, పై అధికారి ఆదేశించిన ఆదేశాలను తుచా – తప్పకుండా పాటించాలని తెలిపారు. పట్టణంలో రాత్రి సమయాలలో ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ పటిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి లభ్యం కాకుండా, గంజాయి రహిత జిల్లా ను సృష్టించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గంజాయి సేవించిన, రవాణా చేసిన, వ్యాపారం చేసిన, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూనే ఉండాలన్నారు. వర్టికల్ విధానం ద్వారా ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా వీధుల నిర్వహణ ఉండాలని, పోలీసు ను కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రౌడీలను సస్పెక్ట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వారి కదలికలను కట్టడి చేస్తూ ఉండాలన్నారు. న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడినప్పుడు, సమాజం మంచి ప్రవర్తన కై అడుగులు పడతాయన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది సమయానుసారంగా విధుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ప్రతి రోజు వ్యాయామం నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేసు పూర్వపరాలు దర్యాప్తు పరిశోధన పై వివరాలను సమీక్షించారు. ఎలాంటి పెండెన్సీ లేకుండా దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టాలన్నారు. విధులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరిస్తూ, దొంగలను పట్టుకుంటూ, ఆర్థిక నేరాల అరికట్టడంలో డైల్ హండ్రెడ్ మరియు పెట్రో కార్ సిబ్బంది చురుకుగా విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐ కె నాగరాజు, ఎస్సైలు ఎస్ జీవన్ రెడ్డి, అనిత, లీలా కృష్ణ, భీమ్ రావు, ఆర్ఎస్ఐ వినోద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం
మల్దకల్ మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
మల్దకలల్ మండలం కేంద్రంలో గ్రామానికి చెందిన పెద్ద రామన్న కులి నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.
గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న: త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.
ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....
ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...
ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సర్పంచ్ చిట్టమ్మ గోపాల్, ప్రహ్లాద రావు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ యాకోబ్, మాజీ ఎంపిటిసి లక్ష్మన్న, నాయకులు వెంకటన్న, మైలగడ్డ చంద్రశేఖర్, నల్లారెడ్డి, నరసింహులు, మధు నాయకి, నరేందర్, రాముడు, నారాయణ, మహేష్, బద్రి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

16 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.లచ్చగూడెంలో ఈ నెల 16వ తేదీ నుంచి నర్సింగ్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టేడియం భవనాన్ని నర్సింగ్ కళాశాల నిర్వహణకు అనువుగా వినియోగించనున్నారు. ఈ నేపథ్యంలో కళాశాల ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులను అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు.
ఈ సందర్భంగా కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆవీజ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొప్పుల రజిని, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ ఉమామహేశ్వరరావు, ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, ఏఈ జమలయ్య, , దమ్మలపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

నూతన రేషన్ దుకాణాలను ప్రారంభోత్సవం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- కేశంపేట మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం..
- నూతన రేషన్ దుకాణాల ప్రారంభం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వివిధ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు కేశంపేట్ మండలంలోని దేవునిగుడి తండా, రాగ్యతండా, చింతకుంటపల్లి, పాటిగడ్డ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవునిగుడి తండా, చింతకుంటపల్లి, పాటిగడ్డ గ్రామాల్లో నూతన రేషన్ దుకాణాలను ప్రారంభించి, మొత్తం 131 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దేవునిగుడి తండాలో 40, చింతకుంటపల్లిలో 54, పాటిగడ్డలో 37 మందికి కార్డులు అందజేశారు. ఆయా గ్రామాల్లో భూగర్భ మురుగునీటి పారుదల పనులకు శంకుస్థాపనలు చేశారు. రాగ్యతండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన పైపులైన్, గేట్‌వాల్ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చింతకుంటపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఎస్సీ సామాజిక భవనం మంజూరుకు కృషి చేస్తానన్నారు. మహిళా సంఘాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూర్చడంతో పాటు సమావేశాల నిర్వహణకు కుర్చీలు, బీరువాలు, జమఖానాలు అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర రెడ్డి, తహశీల్దార్ రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ అప్పా, బాలరాజు గౌడ్, రఘు నాయక్, వీరేశ్, చంద్రపాల్ రెడ్డి, జాంగారి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, కల్లు సాయిలు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



జాతీయ రహదారులు మరియు చీనా× ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్షా సమావేశం



మహబూబాబాద్, నవంబర్.12 జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో చీ∩ మరియు చీనా× ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులు / చీనా× ప్రాజెక్టుల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు / బాధితులకు న్యాయమైన పరిహారం సకాలంలో అందేలా చూడాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. భూముల సర్వే, జాయింట్ మెజర్మెంట్, రికార్డుల సరిచూసుకోవడం వంటి పనులను వేగవంతం చేయాలని, అధికారుల మధ్య సమన్వయం పెంచాలని తెలిపారు.భూసేకరణకు సంబంధించి కోర్టు కేసులు, రైతుల అభ్యంతరాలు ఉంటే వెంటనే పరిశీలించి, చట్ట ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు.రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న భూసేకరణ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ప్రాజెక్టులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా చూడాలని చీనా× మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు భూసేకరణలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులుతో అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డి.ఆర్.ఓ నాగలక్ష్మి , మహబూబాబాద్, తొర్రూరు ఆర్.డి.ఓ లు రాజేశ్వరి, గణేష్, చీనా× అధికారులు, =ుదీ, రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి, మహబూబాబాద్ చే జారీచేయనైనది

ఊరి బడిని కాపాడండి.. పేద పిల్లల భవిష్యత్తును నిలబెట్టండి!



- **తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో గ్రామీణ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు**
- **గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను యథావిధిగా కొనసాగించి, సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు, తగినంత సిబ్బంది, మౌలిక వసతులు కల్పించాలి**

సి కే న్యూస్.ఖమ్మం 12 .పల్లె బడే పేదింటి బిడ్డకు తొలి దేవాలయం.. ఊరి బడే నిరుపేద కుటుంబాల ఆశలకు తొలి మెట్టుగా నిలుస్తోంది. అలాంటి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల ఉనికినే ప్రశ్నార్థకం చేసే విధంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వం తీసుకువస్తున్న పాఠశాలల సమీకరణ విధానం పేద విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది. విద్యా ప్రమాణాలను పెంచాలనే లక్ష్యాన్ని ఎవరూ వ్యతిరేకించకపోయినా, ఆ పేరుతో గ్రామాల్లోని పాఠశాలలను మూసివేసి, చిన్నారులను దూర ప్రాంతాలకు పంపించే పరిస్థితులు కల్పించడం ఎంతవరకు సమంజసమని విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

చిన్నచిన్న ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే సమీకృత ప్రాంగణంలో విద్యాబోధన అందించాలనే ప్రతిపాదన అమలైతే గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ తదితర పాఠశాలల ఉనికికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా తండాలు, గూడేలు, మారుమూల గ్రామాల్లో నివసించే పేద కుటుంబాల చిన్నారులు తమ ఊరిలోనే చదువుకునే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

చిన్నారులకు దూరభారం.. పేద తల్లిదండ్రులకు ఆర్థిక భారం

ఐదేళ్లలోపు చిన్నారులు, ప్రాథమిక తరగతుల విద్యార్థులు ప్రతిరోజూ ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరం ప్రయాణించి పాఠశాలలకు వెళ్లాల్సి వస్తే వారి పరిస్థితి ఏమిటి? రవాణా సదుపాయాలు సక్రమంగా లేకపోతే, బస్సులు సమయానికి అందుబాటులో లేకపోతే ఆ చిన్నారుల చదువు ప్రశ్నార్థకంగా మారదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోతే పిల్లలను దూర ప్రాంతాలకు పంపలేని పేద తల్లిదండ్రులు అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాల్సిన దుస్థితి ఏర్పడవచ్చు. ఫలితంగా విద్యా ఖర్చులు పెరిగి పేద కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడటమే కాకుండా, బడి మానేసే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం ఉంది.

బాలికల చదువుకు భద్రతా సమస్యలు.. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నష్టం

గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి రావడం వల్ల రవాణా, భద్రత, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వారి విద్యకు అడ్డంకులుగా మారే అవకాశముంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలే విద్యకు ప్రధాన ఆధారం. అలాంటి పాఠశాలలను దూర ప్రాంతాలకు తరలిస్తే సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

గురుకులాల ప్రత్యేకతను కాపాడాలి

సాంఘిక సంక్షేమ గురుకులాలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ప్రత్యేక సామాజిక లక్ష్యాలతో ఏర్పాటయ్యాయి. పేద, అణగారిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, ప్రత్యేక పర్యవేక్షణ అందిస్తున్నాయి. వీటిని సాధారణ పాఠశాలలతో విలీనం చేయడం వల్ల వాటి ప్రత్యేక విద్యా విధానం, సంక్షేమ లక్ష్యాలు, పర్యవేక్షణ వ్యవస్థ బలహీనపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గతంలో గురుకుల విద్యా వ్యవస్థలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి అధికారులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, పర్యవేక్షణ, నాణ్యమైన బోధన కారణంగా వందలాది మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగారని గుర్తుచేస్తున్నారు. అదే తరహాలో ప్రస్తుతం ఉన్న గురుకులాలకు సబ్జెక్టుల వారీగా అర్హత కలిగిన అధ్యాపకులు, అవసరమైన సిబ్బంది, మెరుగైన వసతులు కల్పిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచిస్తున్నారు.

కొత్త భవనాల కంటే ఉన్న బడుల అభివృద్ధే ముఖ్యం

రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించడం, భూముల సేకరణ, భవనాల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పనకు దీర్ఘకాలం పట్టే అవకాశం ఉందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త భవనాల నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చే విధానాల కంటే, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమించాలి. సరిపడా బోధనేతర సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ బోధన, ప్రయోగశాలలు, ఆటస్థలాలు వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలి. పాఠశాలల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అధికారుల నిరంతర పర్యవేక్షణలో నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని కోరుతున్నారు.

విద్యాశాఖకు మంత్రి.. విద్యారంగానికి సమర్థవంతమైన పర్యవేక్షణ కావాలి

రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యాశాఖలో అధికారుల మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో గ్రామీణ విద్యా వ్యవస్థను కేంద్రీకరించే విధానాన్ని పునఃపరిశీలించి, సంబంధిత జీవోను రద్దు చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వానికి నిజంగా పేద, నిరుపేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కొత్తగా పాఠశాలల నిర్మాణం, విలీనాల కంటే ఇప్పటికే ఉన్న బడులను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగాలి.. ప్రతి పేద బిడ్డకు తన ఊరిలోనే నాణ్యమైన విద్య అందాలి.. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే తమ ప్రధాన డిమాండ్‌గా పేర్కొంటున్నారు.

ప్రభుత్వం ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, స్వేరోస్, ఇతర ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేసి పేద విద్యార్థుల విద్యాహక్కులను కాపాడుకుంటామని హెచ్చరిస్తున్నారు.

చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



మండల సర్పంచుల ముక్తకంఠ డిమాండ్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు అధికారులను ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.చింతకాని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కరుణశ్రీ పాల్గొన్నారు.సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆయా శాఖల పనితీరు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై అధికారులు సమీక్షించారు. వివిధ శాఖలకు సంబంధించిన వివరాలను అధికారులు సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా చిన్నమండవ సర్పంచ్ రామచంద్రరావు సర్పంచుల తరపున పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో నెలకొన్న పరిస్థితులపై ప్రశ్నిస్తూ, చింతకాని మండలాన్ని ఇప్పటివరకు కరువు మండలంగా ఎందుకు ప్రకటించలేదని అధికారులను నిలదీశారు. మండలంలోని రైతులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే కరువు మండలంగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై అధికారులు స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని, కరువు మండలంగా ప్రకటించే అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అయితే కేవలం హామీలతో సరిపెట్టకుండా చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్ని గ్రామాల సర్పంచులు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బొమ్మెర రామ్మూర్తికి ఘనంగా జన్మదిన వేడుకలు-శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించిన సర్పంచులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిరుమలాపురం, కోమట్లగూడెం గ్రామాల్లో బొమ్మెర రామ్మూర్తి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, కోమట్లగూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

గ్రామ పెద్దలు, అభిమానుల కోలాహలం మధ్య రామ్మూర్తిని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించి, స్వయంగా తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. రామ్మూర్తి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.



యువకుడు అదృశ్యం,అత్తారింటికి వెళ్లిన యువకుడు,

ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు.



సీ కే న్యూస్ చేగుంట (దౌల్తాబాద్) / గొడుగుపల్లి గ్రామానికి చెందిన కర్రె సుమన్ (26) తండ్రి స్వామి, కులం ఎస్సీ మాదిగ, వృత్తి ప్రైవేట్ జాబ్ బుధవారం నాడు రాత్రి 8:45 గంటల సమయంలో మక్క రాజుపేట్ గ్రామం చేగుంట మండలం లోని తన అత్తగారింటికి వచ్చి, బయటకు వెళ్లి వస్తా అని చెప్పి వెళ్ళిన యువకుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని ఫోన్ కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని రావడంతో గొడుగుపల్లి గ్రామానికి కూడా విషయం తెలపగా గొడుగుపల్లి గ్రామానికి కూడా రాలేదు అని తెలవడంతో ఇట్టి విషయంలో అతని తండ్రి కర్రె స్వామి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఈరోజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది,

పెంజర్ల ప్రభుత్వ పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

- **గ్రాజూవా చట్టం, మాదకద్రవ్యాలు, గంజాయి, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనలి**
- **కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి ఫ్యూచర్స్ సిటీ కమిషనర్**



షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో విద్యార్థులు బాల్యదశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. నాగార్జున రెడ్డి సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంజర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాజూవా చట్టం, మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణపై వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఓటీపీ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను,తెలియజేశారు.విద్యార్థులు,ఎట్టి,పరిస్థితుల్లోనూ,మాదకద్రవ్యాలకు,అలవాటు,పడకూడదని,వాటి,అక్రమ,కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మోసాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ బి. నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాల పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో సెంచరీ గ్రూప్ విద్యార్థుల ప్రతిభ.. కళ్యాణ్‌కు ద్వితీయ బహుమతి, నవ్యశ్రీకి కన్సోలేషన్ ప్రైజ్



సి కే న్యూస్ :ఖమ్మం, నవంబర్ 13: విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో నిర్వహించిన “సైన్స్ సూపర్‌స్టార్స్ -- లైవ్” జిల్లా స్థాయి సైన్స్ పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన సెంచరీ గ్రూప్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో సెంచరీ గ్రూప్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి కళ్యాణ్ ద్వితీయ బహుమతి సాధించగా, తొమ్మిదవ తరగతి విద్యార్థిని నవ్యశ్రీ కన్సోలేషన్ ప్రైజ్ అందుకుంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు తమ విజ్ఞానం, ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా సెంచరీ గ్రూప్ డైరెక్టర్లు డీవీఎస్ ప్రభాకర్ రావు, వంశీకృష్ణ విద్యార్థులను అభినందించి వారి విజయంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, వారికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను సైతం అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అయ్యప్ప జ్యువెల్ షాప్ పేరుతో వినియోగదారులను

మోసం చేసిన రంగు రాము అరెస్ట్

- నగల తయారీ, మరమ్మతుల పేరుతో కస్టమర్ల బంగారం, నగదు స్వాహా
- వ్యసనాలకు బానిసై సొంత అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టి డబ్బులు వినియోగం
- బోథ్ బస్ స్టాప్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బోథ్ సీఐ డి. సాయినాథ్



సికె.న్యూస్.బోథ్బోథ్ పట్టణంలో గతంలో అయ్యప్ప జ్యువెల్ షాప్ నిర్వహించిన రంగు రాము (45) =/శీ బోథ్, వినియోగదారులను మోసం చేసిన కేసులో బోథ్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు తన వద్దకు నగలు తయారు చేయించుకోవడానికి, మరమ్మతులు చేయించుకోవడానికి వచ్చే కస్టమర్ల నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద నుండి బంగారం, నగదు తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై, సొంత అవసరాల కోసం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ, డబ్బులు లేకపోవడంతో కస్టమర్లను మోసం చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో భారతి సమత ఔ/ా సందీప్ కుమార్ వద్ద బంగారు గొలుసు తయారు చేస్తానని రూ.45,000 తీసుకొని గొలుసు, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. ముస్తాక్ అహ్మద్ షేక్ ా/ా షేక్ అసృత్ వద్ద 9 గ్రాముల బంగారం, రూ.15,050 తీసుకొని రెండు జతల కమ్మలు తయారు చేసి ఇస్తానని మోసం చేశాడు (జతీ.చీశీ.277/2026). అలాగే మల్లారపు విజయ ఔ/ా బ్రహ్మయ్య వద్ద 3 గ్రాముల బంగారు కమ్మలు మరమ్మతుల కోసం తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు (జతీ.చీశీ.278/2026). ఇలా మరికొంత మంది కస్టమర్లను కూడా మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. కస్టమర్ల నుండి తీసుకున్న బంగారు నగలను బోథ్ పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో సుమారు 10 గ్రాముల బంగారు గొలుసు, 6 కమ్మలను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును కూడా తన సొంత అవసరాల కోసం వినియోగించుకున్నాడు. అనంతరం పోలీసులకు పట్టుబడతాననే భయంతో బోథ్ నుండి హైదరాబాద్‌కు పారిపోయాడు. ఈ రోజు తిరిగి బోథ్‌కు వచ్చిన సమయంలో బోథ్ బస్ స్టాప్ వద్ద పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడి వద్ద నుండి ఒప్పో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ సీఐ డి. సాయినాథ్ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన బంగారు నగలను అప్పగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పాల్గొన్నారు.

నిందితుడి వివరాలు:
రంగు రాము (45) =/శీ బోథ్.

బొమ్మెర రామ్మూర్తికి స్వారో జిల్లా కమిటీ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి బొమ్మెర రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని స్వారో జిల్లా కమిటీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, శాలువాతో బొమ్మెర రామ్మూర్తిని ఘనంగా సత్కరించారు.
ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్వారో జిల్లా ప్రధాన కార్యదర్శి సోముపొంగు శ్యాంసుందర్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మాజీ జిల్లా అధ్యక్షుడు, కాంట్రాక్ట్ జేఏసీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి ఉదయ్, స్వారో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూర శ్రీకాంత్, మధిర నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు స్వారో పృథ్వీ, చింతకాని మండల నాయకులు ఐతం ఆదినారాయణ, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సరిత తిరుపతయ్య.



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జి ఽ టి జి ఎస్ జి డి సి ఎఫ్ ఎల్ ఛైర్పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య గారు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గద్వాల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు
సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. నవంబర్.12.కామేపల్లి మండలం కామేపల్లి గ్రామం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన చెక్కుల పంపిణీ,పింఛన్ మంజూరు పత్రాల పంపిణీకి గౌరవ ఎమ్మెల్యే గారు ముఖ్యఅతిథిగా హాజరు.
వైద్య నిమిత్తం ఖర్చు చేసే మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ పేరిట అందజేస్తున్న చెక్కులు కామేపల్లి మండలం 92 మంది లబ్ధిదారులకు 25 లక్షల రూపాయల పైచిలుకు చెక్కులు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు కామేపల్లి మండలంలో నూతనంగా మంజూరైన 602 మంది ఫించన్ లబ్ధిధారులకు మంజూరు పత్రాలు అందజేశారు.
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్దిరోజులునే ఆరు గ్యారంటీలలో ఒకటేనా మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్ సౌకర్యం కల్పించిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది-ఎమ్మెల్యే కనకయ్య ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామని ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని ప్రజల్లో ఒక అపోహ ఉన్నది కానీ మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఖాళీ ఖజానాను గత ముఖ్యమంత్రి కేసీఆర్ మనకు అప్పజెప్పారు రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా సంక్షేమ పథకాల ఆగకూడదని ప్రజా అవసరాలే ధ్యేయంగా ప్రతిక్షణం ప్రతి రూపాయి కూడా ప్రజల కోసం వెచ్చిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ళు,రైతు భరోసా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఒంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు చేసిన మొత్తంలో ఎంతో కొంత ఇచ్చి వారికి చేదోడు వాదోడుగా నిలవాలని రేవంత్ రెడ్డి గారి సంకల్పం ప్రకారం తుచా తప్పకుండా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నాం గత ప్రభుత్వం బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కులాల పేరిట మతాల పేరిట విభజించి లోన్లు ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిన ఘనత వారిది.6 గ్యారంటీల్లో లేనప్పటికీ కూడా ఒంటరి మహిళలకు,వితంతువులకు వికలాంగులకు,గీత కార్మికులకు ఫెంఛన్ ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 4లక్షల 50వేల మందికి పింఛన్లు మంజూరు చేసి ఈరోజు పంపిణీ చేస్తున్నాం ఇది ప్రజా ప్రభుత్వం ఘనత ప్రజలందరు,మనకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి కామేపల్లి మండలం కామేపల్లి గ్రామం స్థానిక రైతు వేదికలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి గారి పేరిట అందజేసే సిఎంఆర్ చెక్కులు మండలంలోని 92 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు 25 లక్షల రూపాయల పైచిలుకు వ్యయం గల చెక్కులను అందజేసి తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నాలుగు లక్షల 50 వేల మంది అర్హులైన లబ్ధిదారులు మంజూరు చేసిన ఫించన్ లో భాగంగా కామేపల్లి మండలంలోని వితంతువులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు మంజూరు చేసిన పింఛన్ లో భాగంగా 602 మందికి మంజూరైన ఫించన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఇల్లందు నియోజక వర్గం గౌరవ శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి కామేపల్లి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి, కొండాయిగూడెం, కామేపల్లి సొసైటి చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటి సెక్రెటరి పత్తే మహ్మద్,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, ూవీజ డైరెక్టర్లు గబ్రూ,బావుసింగ్,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

నేడు బిసి హక్కుల సమితి జిల్లా మహాసభ



హాజరుకానున్న కూనంనేని, నెల్లికంటి



సి కే న్యూస్ .ఖమ్మం : బిసి హక్కుల సాధన సమితి ఖమ్మంజిల్లా మహాసభ నేడు 13 .11 26 న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎంబి గార్డెన్స్లో జరుగుతుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, పూర్వ ఐఏఎస్ అధికారి చిరంజీవులు హాజరు కానున్నారని వారు తెలిపారు. ఈ మహాసభకు జిల్లాలోని అన్ని మండలాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ మహాసభల్లో బిసి హక్కులకు సంబంధించి చర్చించి కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మండలాల్లో బిసి హక్కుల సాధన సమితి మహాసభలను పూర్తి చేయడం జరిగిందన్నారు.

పశుగ్రాసం కొరత పై సీఎం చంద్రబాబు తక్షణ కార్యాచరణ.

- **మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తితో రూ.కోటి విలువైన 250 టన్నుల మేత సరఫరాకు ఆదేశాలు.**
- **ఎల్‌నినో ప్రభావంతో రెండు జిల్లాల్లో పశుగ్రాసం కొరత.**
- **లోటు ఉన్న ప్రాంతాలకు మేత అందించేలా అధికారులకు ఆదేశాలు.**

అమరావతి,సి కే న్యూస్ . నవంబర్ 12: ఎల్‌నినో ప్రభావంతో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పశు గ్రాసం కొరత తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో పశు పోషకులకు అండగా నిలిచేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించి అధికారులను అప్రమత్తం చేశారు. రెండు జిల్లాల్లో పశుగ్రాసం లభ్యత, అవసరాలు, కొరత ఉన్న ప్రాంతాల పై సమీక్ష నిర్వహించి.. లోటు ఉన్న చోట్లకు వెంటనే మేత సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ మేరకు రూ.కోటి విలువైన 250 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని తక్షణమే సరఫరా చేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర తెలిపారు. అధికారుల సమీక్షలో రెండు జిల్లాల్లో కలిపి సుమారు 11.04 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం కొరత ఉన్నట్లు వెల్లడైంది.కేబినెట్ సమావేశంలో మంత్రి ప్రస్తావన...నవంబర్ 10 న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పశుగ్రాసం కొరత అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉండే అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పశువులకు మేత అందుబాటులో లేకపోతే రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని వివరించారు. పశుసంపదను కాపాడటంతో పాటు పశు పోషకుల జీవనోపాధికి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అన్ని సచివాలయాల పరిధిలో కొరత...
శ్రీ సత్యసాయి జిల్లా లోని మొత్తం 363 రెవెన్యూ గ్రామ సచివాలయాల పరిధిలో పశుగ్రాసం కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలో 3,56,900 ఆవులు, గేదెలు, 32,49,250 గొర్రెలు, మేకలు ఉన్నాయి. ప్రస్తుతం 2,39,891 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంది. 90 రోజుల అవసరాలకు 4,58,946 మెట్రిక్ టన్నులు కావాల్సి ఉండగా.. 2,19,055 మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడింది. అనంతపురంలో 8.84 లక్షల మెట్రిక్ టన్నుల కొరత...అనంతపురం జిల్లా లోని 362 రెవెన్యూ గ్రామ సచివాలయాలకుగాను 293 పరిధుల్లో పశుగ్రాసం కొరత ఉన్నట్లు సమీక్షలో వెల్లడైంది. జిల్లాలో 3,50,425 ఆవులు, గేదెలు, 8,84,756 గొర్రెలు, మేకలు ఉన్నాయి. ప్రస్తుతం 3,87,533 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉండగా.. 90 రోజుల అవసరం 12,72,426 మెట్రిక్ టన్నులుగా అంచనా వేశారు. దీంతో 8,84,893 మెట్రిక్ టన్నుల లోటు ఉన్నట్లు గుర్తించారు. రూ.కోటి విలువైన 250 టన్నుల పశుగ్రాసం తక్షణ సరఫరా...రెండు జిల్లాల్లో పశుగ్రాసం కొరత తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సరఫరాకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర తెలిపారు. ఇందులో భాగంగా రూ.కోటి విలువైన 250 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని తక్షణమే సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరాలకు అనుగుణంగా ఎండుగడ్డి, పచ్చిగడ్డి, పశుదాణా అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

బావిలోకి దూసుకెళ్లిన ఎద్దుల బండి.. ఒక ఎద్దు మృతి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
రైతుకు, మరో ఎద్దుకు గాయాలు
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పి. సుందర్ రాజుకు చెందిన ఎద్దుల బండి ప్రమాదవశాత్తు అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒక ఎద్దు మృతి చెందగా, మరో ఎద్దుతో పాటు రైతు సుందర్ రాజు గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంతో రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది.ం

ధరూర్ నూతన వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి 2లక్ష 9 రూపాయలను విరాళం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ధరూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి ం విగ్రహ ప్రతిష్ట కొరకు 2 లక్ష 9 రూపాయల విరాళాలు ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తరపున ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా వాల్మీకి కమిటీ సభ్యులకు నగదు ను అందజేశారు....
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంగాల నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి నవీన్ రెడ్డి, ,వాల్మీకి కమిటీ సభ్యులు అంజనేయులు, రాము, సవారప్ప, గోవిందు నాయకులు తదితరులు పాల్గొన్నారు